తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

కరీంనగర్ - నిజామాబాద్

రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి

పెద్దపల్లి | జగిత్యాల

బుధవారం 29 ఏప్రిల్ 2026 | పేజీలు : 8

## బాలల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత : కలెక్టర్

**❍ చిన్న పిల్లల హక్కుల భంగన సమస్య వస్తే వెంటనే 1098 చైల్డ్ హెల్ప్‌లైన్‌కు సమాచారం ఇవ్వాలి**

**❍ మీవిద్యా నాణ్యత పెంపుతో పాటు పిల్లల ఆరోగ్యం, పోషణపై ప్రత్యేక దృష్టి:కలెక్టర్ కోయ శ్రీ హర్ష**




**పెద్దపల్లి,ఏప్రిల్ 28(జనంసాక్షి) :** బాలల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాలల సంరక్షణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ బాలల సంరక్షణలో ప్రతి ఒక్కరి బాధ్యత ఉందని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న మిషన్ వాత్సలయ్, అంగన్వాడీ సేవలు, ప్రీ-ప్రైమరీ విద్య, బాలల సదనాల ద్వారా పిల్లల సమగ్ర అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.ప్రతి బాలుడికి నాణ్యమైన విద్య, సముచిత పోషకాహారం, సురక్షిత వాతావరణం పొందే హక్కు ఉందని స్పష్టం చేశారు. ఏ చిన్నారికి అయినా సమస్యలు ఎదురైతే వెంటనే 1098 చైల్డ్ హెల్ప్‌లైన్‌కు సమాచారం ఇవ్వాలని సూచించారు.పెద్దపల్లి జిల్లాలో విద్యా రంగంలో మౌలిక సదుపాయాల అభివృద్ధితో పాటు నాణ్యత పెంపుపై దృష్టి సారిస్తున్నామని తెలిపారు. విద్యార్థుల చదివే సామర్థ్యం (ఓ ఆర్ ఎఫ్), పఠన అవగాహన (ఆర్ సి) వంటి సూచికల్లో గణనీయ మైన మెరుగుదల నమోదైందన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నపిల్లలకు సమతుల్య పోషకాహారం అందిస్తూ, వారి ఎదుగుదలను నిరంతరం పర్యవేక్షిస్తున్నామని చెప్పారు. ఆర్.బీ.ఎస్.కే కార్యక్రమం ద్వారా పిల్లలకు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తూ, ఏ ఆరోగ్య సమస్య ఉన్నా తక్షణ చికిత్స అందిస్తున్నామని, అవసర మైతే శస్త్రచికిత్సలను కూడా ఉచితంగా నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు.అనంతరం బాల్యవివాహాల రహిత గ్రామంగా ఎంపికైన పెద్దపల్లి మండలం బ్రాహ్మణపల్లి గ్రామ సర్పంచ్ కు జిల్లా కలెక్టర్ సర్టిఫికెట్‌ను అందజేశారు. బాల్యవివాహాల నిర్మూలనలో గ్రామ ప్రజలు చూపిన చైతన్యం అభినందనీయమని కలెక్టర్ ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారి వేణుగోపాల్ రావు,జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కాళిందిని, అదనపు గ్రామీణ అభివృద్ధి అధికారి రవీందర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## హుస్నాబాద్ గౌరవాన్ని పెంచుతా

### మంత్రి పొన్నం ప్రభాకర్

**సైదాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి పొన్నం**



**సైదాపూర్ ఏప్రిల్ 28( జనంసాక్షి)** గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్లు పెండింగ్ పనులు త్వరగా పూర్తి కావాలి.బూత్ లెవెల్ ఏజెంట్ లు నియమించి సర్‌లో ఓట్ల తొలగింపు విషయంలో జాగ్రత్తగా ఉండా లన్నారు. ప్రభుత్వ స్కూల్ అడ్మిషన్ ల సంఖ్య పెంచా లన్నారు. ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేయాలన్నారు. గ్రామాల్లో వచ్చే వర్షాకాలంలో ప్లాంటేషన్ చేయాలి.. ప్రత్యేక కమిటీ ధాన్యం కొనుగోలు లో సమస్యలు రాకుండా ఐదు మంది రైతులతో ఒక కమిటీ ఏర్పాటు చేయాలన్నారు. గ్రామాల్లో ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలీ. హెల్త్ క్యాంప్ లు ఏర్పాటు చేయాలన్నారు. ఒక్కో మండలానికి ఒక్కో మెడికల్ కాలేజీ దత్తత తీసుకున్నాయి..ప్రతి గ్రామంలో మెడికల్ క్యాంప్ లు ఏర్పాటు చేస్తున్నారు.మండలంలో రోడ్లు ,బ్రిడ్జి కు సంక్షన్ అయి పనులు ప్రారంభం కానివి ప్రారంభం అయ్యేలా చూడాలన్నారు.మండల కార్యవర్గం పునర్వ్యవస్థీకరణ చేస్తామన్నారు.గ్రామాల్లో పార్టీ క్యాడర్ బలోపేతం చేయాలన్నారు.నన్ను గెలిపిస్తే హుస్నాబాద్ నియోజకవర్గం అంటే గౌరవం పెంచుత అని చెప్పా గౌరవాన్ని పెంచేలా చేస్తున్నన్నారు. ప్రభుత్వ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని కార్యకర్తలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ దొంత సుధాకర్ సర్పంచ్లు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## సుల్తానాబాద్‌లో అక్రమ పట్టాల కలకలం

**❍సుల్తానాబాద్ లో భూ, తిమింగ లం.ప్రభుత్వ భూమిని అక్రమ పట్టా,నాలా కన్వెన్షన్,చేయించుకున్న,భూ స్వామిపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్, ఆర్డీవో, తహసిల్దార్లకు వినతిపత్రం ❍ పేదవాడికి గుంట పట్టా చేయని అధికారులు భూస్వాములకు,ఎకరాల కొ ద్ది ఎలా పట్టా చేస్తారు?❍ సర్వే నంబర్ 221 లో 11 ఎకరాల 31 గుంటల భూస్వామి భూకబ్జా ❍ సుల్తానాబాద్ మండలంలో వెలుగులోకి వస్తున్న ప్రభుత్వ భూకబ్జా**



**సుల్తానాబాద్,ఏప్రిల్ 28(జనంసాక్షి) :** సుల్తానాబాద్ మండలంలో బడా భూస్వామి, 11 ఎకరాల 31 గుంటల ప్రభుత్వ భూమి పై కన్నేసి, ఏకంగా తన డబ్బు పలుకుబడితో అక్రమ పట్టా చేయించుకోవడమే కాకుండా నాలా కన్వర్షన్ కూడా చేయించాడన్న ఆరోపణలు మండలంలో గుప్పమన్నాయి. పేదవారికి ఒక గుంట ప్రభుత్వ భూమి పట్ట కావాలంటే ఎన్నో ఆంక్షలుపెట్టే నేటి రోజుల్లో, ఏకంగా 11 ఎకరాల 31 గుంటల ప్రభుత్వ భూమిని ఎలా పట్టా చేస్తారంటూ, మూ డు గ్రామాల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తూ జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేసిన సంఘటన వెలుగులోకి వచ్చింది. వివరాలలోకి వెళితే, మండలం లోని కనుకుల గ్రామ శివారులో గల సర్వే నెంబర్ 221 ప్రభుత్వ భూమి మొత్తం దాదాపు 100 ఎకరాల వరకు ఉండగా, అందులో నుండి 11 ఎకరాల 31 గుంటల ప్రభుత్వ భూమిని, ప్రముఖ కాంట్రాక్టర్, భూస్వామి, జిన్నా శ్రీనివాసరెడ్డి అనే వ్యక్తి తన అలుకుబడి ఉపయోగించి, అక్రమపట్టా చేయించుకున్నారని, ఆరోపిస్తూ, ఇట్టి భూమి మూడు గ్రామాలకు సంబంధించిన ప్రజల కనీస సౌకర్యాల కోసం,అవసరాల రీత్యా, ఉపయోగపడే,విధంగా చర్యలు తీసుకోవాలని, సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో, జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షకు వినతిపత్రం అంద జేశారు. అంతే కాకుం డా, ఆర్‌డిఓ, తహసిల్దార్ ల కు,కనుకుల గ్రామ సర్పంచి కర్రే కవిత కుమార్, రాముని పల్లి సర్పంచ్ సుబ్బని అ న స ా య ం రాయమల్లు,బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ డీఎస్పీ జిల్లా స్టీరింగ్ కమిటీ మెంబర్ ఆవునూరి సతీష్, మాజీ ఎంపీటీసీ మైలారం నారాయణ, ఉపసర్పంచ్ ముద్దసాని సంతోష్, ఆధ్వర్యంలో మూడు గ్రామాల, వార్డ్ మెంబర్లు, కుల సంఘాల నాయకులు, పెద్ద ఎత్తున తరలివెల్లి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిన్నా శ్రీనివాస్ రెడ్డి అనే వ్యక్తి తన డబ్బు పలుకుబడిని ఉపయోగించి ప్రభుత్వ భూమిని అక్రమ పట్టా చేయించుకోవడమే కాకుండా, నాలా కన్వర్షన్ చేయించడం,ప్రభుత్వాన్ని మోసం చేసి, పక్కదారి పట్టించడమేనేని ఆరోపిస్తూ, ఆవేదన వ్యక్తం చేశారు. ే అక్రమ పట్ట భూమిపై పూర్తిస్థాయిలో విచారణ చేసి, వెంటనే అక్రమ పట్టా, నాలా కన్వర్షన్ రద్దుచేసి, మూడు గ్రామాల ప్రజలకు న్యాయం చేయాలని కోరారు. విచారణ పూర్తిగా న్యాయంగా, పారదర్శకంగా కొనసాగాలని కోరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, సంబంధిత మంత్రులకు, వినతి పత్రం అందజేయనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో కనుకుల గ్రామ సర్పంచ్ కర్రె కవిత కుమార్,రాముని పల్లి సర్పంచ్ సుబ్బని అనసూయ రాయమల్లు, ఉప సర్పంచ్ ముద్దసాని సంతోష్, ఆవు నూరి సతీష్, వార్డు సభ్యులు ఇల్లందుల శ్రీనివాస్, తిరుమలేష్, తిప్పారపు లక్ష్మణ్, పోలు శ్రీనివాస్, చుక్క మొగిలి, సుధాకర్ రెడ్డి,రామ్ రెడ్డి, కొంపల్లి రాజేశం తో పాటు తదితరులు, మూడు గ్రామాల ప్రజలు, ప్రజా ప్రతినిధులు దాదాపు 100 మంది పాల్గొన్నారు.

## గ్రామ గ్రామాన" మేడే" జెండా ఎగురవేయాలి

### సిఐటియు జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు



**సుల్తానాబాద్,ఏప్రిల్ 28(జనంసాక్షి) :** 140 వ మేడే కరపత్రాలను మంగళవారం, సుల్తానాబాద్ రైస్ మిల్ అసోసియేషన్ కెనాల్ వద్ద ఆవిష్కరించారు. ఈ సందర్భం గా సిఐటియు జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు మాట్లాడుతూ, ప్రపంచ కార్మిక దినోత్సవం మే డే ను జిల్లాలోని కార్మిక వర్గం గ్రామ గ్రామాన పతాకా విష్కరణతో సంఘటితశక్తిని ప్రదర్శించాలని విజ్ఞప్తి చేశారు. నేడు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మికులకు నష్టం చేసి యజ మానులకు లాభం చేసి నాలుగు లేబర్ కోడ్స్ ను తెచ్చిందని, దీనితో 8 గంటల పని విధానం 12 గంటలకు మారుతుం దని,ఈ ప్రమాదకరమైన లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలని, పాత కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ ఈ మేడే జరుపుకోవాలని అన్నారు. 140 సంవత్సరాల క్రితం ఎనిమిది గంటల పని దినం అమలు కోసం పోరాడి ప్రాణ త్యాగా లు చేసిన అమరవీరులను స్మరించుకుంటూ ఎనిమిది గంటల పని దినం హక్కును కాపాడుకుంటామని ప్రతిన భూనాలని అదే చికాగో అమరులకు అర్పించే నిజమైన నివాళి అని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వర్గానికి ఉపయోగపడే కార్యక్రమాలు ఏమి చేయకపోగా ఉన్న హక్కులను, చట్టాలను, సౌకర్యాలను తొల గిస్తున్నాయని ఇది కార్మిక వర్గానికి ఒక సవాలుగా మారిందని, పెట్టుబడిదారీ విధానం సామ్రాజ్యవాదులు కలిసి కార్మిక వర్గంపై చేస్తున్న ఈ దాడిని ఎదుర్కోవ డానికి అన్ని రంగాల కార్మికులు సంగటిత శక్తిని ప్రదర్శించి హక్కులను, సౌకర్యాలను, చట్టాలను కాపాడుకోవడానికి దీక్ష భూనా లని, అందుకే ఈ మేడేను అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని, అందుకు మొత్తం కార్మిక వర్గం జెండా ఆవిష్కరణ లు,ప్రదర్శనలు, సభలు ద్వారా తమ యొక్క ఆకాంక్షను వెలుబుచ్చాలని, అందుకు సమయం ఆసన్నమైందని కావున జిల్లాలోని కార్మిక వర్గం మొత్తం ఈ మేడే కార్యక్ర మాన్ని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సుల్తానాబాద్ మండల కన్వీనర్ తాండ్ర అంజయ్య, కో కన్వీనర్ రాజమల్లు, కిరణ్, శంకరయ్య, పర్వతాలు, రాజయ్య, రాజు, లింగయ్య,శ్రీకాంత్, రమేష్, సంతోష్, సుధాకర్ రావు, శీను, రవి, ఓదెలు, రాము,వసంత్, రాజేశం, మహేందర్, విలాస్, రవీందర్, అబ్బాస్,నవీన్,రఘుపతి రెడ్డి, ప్రభాకర్, వేణు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# వీధులు విశాలంగా ఉంచుకోవాలి

### నగర మేయర్ మహంకాళి స్వామి



**గోదావరిఖని, జనంసాక్షి :** వీధులు విశాలంగా ఉంచుకోవాలని రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి ప్రజలను కోరారు. వార్డు సందర్శన లో భాగంగా మంగళ వారం 47 వ డివిజన్ మార్కండేయ కాలనీ లో స్థానిక కార్పొరేటర్ దాసరి సాంబమూర్తి , నగర పాలక సంస్థ అధికారులతో కలిసి ఆయన పర్యటించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు ఆక్రమించి ఇంటి ముందు గద్దెలు , మెట్లు నిర్మించడం , చెట్ల కొమ్మలతో , పిచ్చి చెట్లతో దారి మూసుకుపోయేలా చేయడం వలన ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు. . ఎం ఎల్ఎ రాజ్ ఠాకూర్ సూచనల మేరకు వార్డు సందర్శన కార్యక్రమం నిర్వహిస్తున్నామని అన్నారు. వార్డు సందర్శనలో భాగంగా నగర పాలక సంస్థ పై ఆర్థిక భారం పడకుండా డ్రైనేజ్ పూడిక తీత , పిచ్చి చెట్ల తొలగింపు వంటి స్పెషల్ డ్రైవ్ సానిటేషన్ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతున్నదని అన్నారు. అభివృద్ధి కార్యక్రమాలకు నిధుల కొరత రాకుండా ఎం ఎల్ ఎ కోట్లాది రూపాయలు మంజూరు చేయిస్తున్నారని అన్నారు . సుమారు రూ 800 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు కొనసాగుతున్న తరుణంలో మిగిలిపోయిన ప్రాంతాల్లో కూడా రోడ్లు , యు జి డి వేయడంతో పాటు స్థానికుల కోరిక మేరకు హనుమాన్ గుడి వీధిలో కల్వర్ట్ కూడా నిర్మించడానికి ఏర్పాట్లు చేస్తామని అన్నారు. స్వచ్ఛ నగరంగా తీర్చిదిద్దడానికి జరుగుతున్న ప్రయత్నానికి తమ వంతుగా బహిరంగ ప్రదేశాలలో చెత్త వేయకుండా ప్రజలు సహకరించాలని కోరారు. కాగా మేయర్ ఆదేశాల ప్రకారం జి సి బి యంత్రాలతో మార్కండేయ కాలనీ మేజర్ నాలాలో పూడిక తొలగించే పనులు చేపట్టారు . నాలా ప్రక్కన ఖాళీ స్థలాల్లో పెరిగిన పిచ్చి చెట్లు తొలగించి శుభ్రం చేయించారు. ఇండ్ల ముందు స్థలం ఆక్రమించి నిర్మించిన గద్దెలు తొలగించారు. రోడ్డు మీదకు వేలాడుతున్న చెట్ల కొమ్మలను నరికివేశారు , గోడల ప్రక్కన పెరిగిన పిచ్చి చెట్లను , పొదలను తొలగించి వీధులు విశాలంగా ఉండేలా చర్యలు తీసుకున్నారు . ఈ సంధర్భంగా స్థానికులు నోటు పుస్తకాలు అందించి మేయర్ కు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ వడ్లూరి రవి, నగర పాలక సంస్థ ఇ ఇ. పి వి. రామన్, టి పి ఎస్ నవీన్ , డి ఇ ఇ అఫ్జాల్ , సూపరింటెండెంట్ పబ్బాల శ్రీనివాస్ , జవాన్ సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## మల్కాపూర్ గ్రామంలో నేడు సింగరేణి ఉచిత వైద్య శిబిరం



**గోదావరిఖని, జనంసాక్షి :** రామగుండం ఏరియా.1 పరిధిలోని ప్రభావిత గ్రామాల ప్రజల ఆరోగ్య సంరక్షణలో భాగంగా ఆర్జి.1 జి.యం డి.లలిత్ కుమార్ సూచన మేరకు బుధవారం మల్కాపూర్ గ్రామంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించటం జరుగుతుందని అధికార ప్రతినిధి యం రవీందర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామ ప్రజల ఆరోగ్య సంరక్షణే ధ్యేయంగా ఏర్పాటు చేస్తున్న ఈ శిబిరంలో అనుభవజ్ఞులైన వైద్యులు ఉచితంగా పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి మందులను పంపిణీ చేయనున్నారు. మెడికల్ క్యాంప్ లో సీజనల్ వ్యాధులకు ఎండాకాలం దృష్ట్యా ఎదుర్కొంటున్న అనారోగ్య సమస్యలు, తీసుకోవలసిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పిస్తామని, గ్రామస్తులందరు సద్వినియోగించుకోవాలని తెలిపారు.

## కరాటే క్లబ్ విద్యార్థుల గిన్నిస్ వరల్డ్ రికార్డు



**గోదావరిఖని, జనంసాక్షి :** హైదరాబాద్ లోని గచ్చిబౌలి స్టేడియంలో నిర్వహించిన కరాటే పోటీలలో గోదావరిఖని చంద్రశేఖర్ నగర్ కి చెందిన డ్రాగన్ షోటోకాన్ కరాటే క్లబ్ విద్యార్థులు పాల్గొని గిన్నిస్ వరల్డ్ రికార్డ్ సాధించారు. ఈ సందర్భంగా కరాటే మాస్టర్ పసునూటి చందు మాట్లాడుతూ హైదరాబాద్ గచ్చిబౌలి స్టేడియం లో నిర్వహించిన ఈ పోటీలలో సుమారు రెండు వేల మందికి పైగా విద్యార్థులు, మాస్టర్స్ పాల్గొని, కాటా విభాగం లో ఏకాదటిగా 40 సార్లు కాటా చేయటం వలన గిన్నిస్ వరల్డ్ రికార్డ్ సాధించినట్లు అయన తెలిపారు.. క్లబ్ నుండి సీనియర్స్, జూనియర్స్, టింగు జయ సాయి చరణ్, సహస్ర, ఆయాన్ష్, కృతిక్,సాయి రోషన్,స్పందన,అనన్య ,ఎం.డి జైన్, సర్వీన్ రెడ్డి, లాస్య ప్రియా, ప్రణీత్,రోనీత్ కుమార్,లక్ష్మి ప్రియా,రిషిత,అక్షయ్, అభిషేక్, సాత్విక్ నందన్,రజినీకాంత్ భవాని, వాసికర్,శ్రీ హర్షిత్, నేత్ర, శ్రీ వికసిని,స్మితేష్, శ్రీ హరిషిని, భార్గవ రామ, అశ్విత్ రెడ్డి, శైలెందర్, దీపిక దుర్గ, సాత్విక్, శ్రీనందన్, శ్రీ సిద్విక్, అధ్య, శాన్వి శ్రీ, అక్షిత,రికార్డ్ సాధించారు. రికార్డ్ సాధించిన విద్యార్థులను స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, తల్లిదండ్రులు అభినందనలు తెలిపారు.

# జిల్లాలో యోగా వేసవి శిక్షణ శిబిరాలు

### కన్న కృష్ణకు సన్మానం



**కరీంనగర్ టౌన్ ఏప్రిల్ 28 ( జనం సాక్షి )** జిల్లాలో వివిధ మండలాలలో యోగా వేసవి శిక్షణ శిబిరాలు నిర్వహించనున్నట్లు జిల్లా యోగా అసోసియేషన్ ప్రకటించింది. మంగళవారం ఉదయం స్థానిక తారక హోటల్లో జరిగిన అసోసియేషన్ కార్యవర్గ సమావేశంలో అధ్యక్షులు నాగిరెడ్డి సిద్ధారెడ్డి, కార్యదర్శి గుంటి రామకృష్ణ ఈ విషయాన్ని వెల్లడించారు. ముఖ్య కేంద్రాలలో శిబిరాలు నిర్వహించేందుకు ప్రణాళికలు సిద్ధం చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా రెండవసారి మున్సిపల్ కోఆప్షన్ మెంబర్గా ఎంపికైన జిల్లా యోగా అసోసియేషన్ ఉపాధ్యక్షులు కన్న కృష్ణను ఘనంగా సన్మానించారు. 1999 నుండి ఉపాధ్యక్షులుగా సేవలందిస్తూ సంఘ బలోపేతానికి ఆయన చేసిన కృషిని నాయకులు కొనియాడారు. కన్న కృష్ణ వివిధ సామాజిక, రాజకీయ రంగాల్లో సేవలందించారు. ఎస్.ఆర్.ఆర్ కళాశాల ప్రధాన కార్యదర్శిగా, ఎన్ఎస్యూఐ ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శిగా, మున్సిపల్ కౌన్సిలర్గా, కోఆప్షన్ మెంబర్గా, కరీంనగర్ నగర కాంగ్రెస్ అధ్యక్షులుగా, ప్రస్తుతం జిల్లా బీజేపీ ఉపాధ్యక్షులుగా పనిచేశారు. అలాగే సెపక్ టక్రా అసోసియేషన్ అధ్యక్షులుగా, వైశ్య సంఘంలో వివిధ హోదాల్లో 25 ఏళ్లుగా సేవలందించారు. వేసవి యోగా శిక్షణ శిబిరాలకు తన వంతు సహకారం అందిస్తానని కన్న కృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రెజరర్ పి. స్వరూప చారి, యోగా కోచ్ పి.మల్లేశ్వరి, సభ్యులు కె.ప్రశాంత్, ఏ.ఆనంద్ కిషోర్, జనగామ సత్యనారాయణ, ఎం.రాజమౌళి, ఎం.వికాస్, పుష్పలత, మనోహర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి పిల్లలకు స్కూల్ రెడీనెస్ మేళా నిర్వహణ



**గోదావరిఖని, జనంసాక్షి :** స్థానిక ఇందిరానగర్ 46వ డివిజన్లోని మహాలక్ష్మి ఫంక్షన్ హాల్లో అంగన్వాడి పిల్లల కోసం ప్రాంతం ఎడ్యుకేషన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్కూల్ రెడీనెస్ మేళా (ఎస్ ఆర్ ఎమ్) నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రామగుండం నగరపాలక సంస్థ మేయర్ మహంకాళి స్వామి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అలాగే 53వ డివిజన్ కార్పొరేటర్ గట్ల రమేష్, రామగుండం సీడీపీఓ అలేఖ్య పటేల్, డివిజన్ అధ్యక్షుడు అనిల్ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా ప్రాంతం ఎడ్యుకేషన్ ఫౌండేషన్ మాస్టర్ ట్రైనర్ మిట్టపల్లి లిటిల్ మాట్లాడుతూ, అంగన్వాడి పిల్లల కోసం నిర్వహించే ఈ మేళా ద్వారా వారు గత సంవత్సరం నేర్చుకున్న విషయాలను మరచిపోకుండా ఉండటమే కాకుండా, వారి అభ్యాస స్థాయిని అంచనా వేయడానికి ప్రత్యేక డెవలప్మెంట్ యాక్టివిటీస్ స్టాల్స్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ స్టాల్స్లో శారీరక, మానసిక, పూర్వ గణిత, భాషా అభివృద్ధి వంటి అంశాలపై కార్యకలాపాలు నిర్వహించి, అసెస్మెంట్ కార్డుల ద్వారా తల్లిదండ్రులకు నివేదికలు అందజేస్తామని చెప్పారు. ఇక సమ్మర్ సెలవుల్లో పిల్లలు విద్యను కొనసాగించేందుకు సమ్మర్ క్యాంప్ ఏర్పాటు చేయడంతో పాటు తల్లిదండ్రుల కోసం వాట్సాప్ గ్రూప్ సృష్టించి, రోజువారీ కార్యకలాపాలను పంచుతూ పిల్లలను చురుకుగా ఉంచేందుకు ప్రోత్సహిస్తున్నామని వివరించారు. ముఖ్య అతిథి మహంకాళి స్వామి మాట్లాడుతూ, అంగన్వాడి కేంద్రాల్లో ఇలాంటి స్కూల్ రెడీనెస్ మేళాలు, వార్షికోత్సవాలు నిర్వహించడం ద్వారా పిల్లల సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. పిల్లలు నేర్చుకున్న విషయాలను నిలుపుకోవడంలో ఇవి కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలను అంగన్వాడి కేంద్రాలకు పంపాలని సూచించారు. అంగన్వాడి కేంద్రాల్లో విద్యతో పాటు కమ్యూనిటీ ఆధారిత కార్యక్రమాలు, సీమంతాలు, అన్నప్రాసన వంటి కార్యక్రమాలు కూడా సమర్థవంతంగా నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. ఈ సేవలను గర్భిణీ, బాలింత తల్లులు వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సీడీపీఓ అలేఖ్య పటేల్ మరియు మాస్టర్ ట్రైనర్ మిట్టపల్లి లిటిల్ను అభినందించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సెక్టార్ సూపర్వైజర్లు మమత, షిరిన్, ఇందిరానగర్ అంగన్వాడి టీచర్లు శారద, రజిత, మమత, అల్లూరి తదితరులు, అలాగే అంగన్వాడి పిల్లల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో

## విద్యుత్ బకాయిలు చెల్లించకుంటే బొగ్గు విద్యుత్ సప్లై బంద్ చేయిస్తాం



**గోదావరిఖని, జనంసాక్షి :** సింగరేణికి ప్రభుత్వ రంగ సంస్థలైన విద్యుత్ సంస్థల నుండి రావాల్సిన 46 వేల కోట్ల బకాయిలను చెల్లించాలని డిమాండ్ చేస్తూ హైదరాబాదులోని విద్యుత్ సౌధ వద్ద పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ మాట్లాడుతూ తెలంగాణ కొంగుబంగారంగా కొనసాగుతున్న సింగరేణి సంస్థకు రావాల్సిన బకాయిలను చెల్లింపులు చేయకుంటే బకాయిలు పడ్డ విద్యుత్ సంస్థలకు బొగ్గు, జైపూర్ ప్లాంట్ ద్వారా ఉత్పత్తి అయిన విద్యుత్ నిలుపుదల చేస్తామని హెచ్చరించారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు కళ్ళు తెరిచి లాభాలు వచ్చినప్పుడు బోనంజాలు అని ప్రకటించిన ప్రభుత్వ ప్రజాప్రతినిధులు నేడు కళ్ళు తెరిచి ఆర్థిక లేమి నుండి సింగరేణిని గట్టెక్కించాలని లేదంటే భవిష్యత్తులో బి ఐ ఎ ఫ్ ఆర్ లోకి వెళ్లే ప్రమాదం ఉన్నదన్నారు. ప్రభుత్వ పాలకులు సింగరేణి నుండి ఎక్కువ లాభాలు చూపుతూ లాభాల నుండి సంస్థ అభివృద్ధి పేరిట వేల కోట్ల రూపాయలు పక్కకు పెడుతున్నామని గొప్పలు చెబుతూ పూర్తిస్థాయిలో డబ్బులను వాడుకుంటూ సంస్థ జీతాల కోసం బ్యాంకుల చుట్టూ చెప్పులు అరిగేలా తిరుగుతుంటే పట్టించుకోక కనీసం అసెంబ్లీలో బకాయిలపై మాట్లాడకుండా చిన్న చూపు చూడడం ఏ విధంగా సరైనదని ఇప్పటికైనా స్పందించి బకాయిలు విడుదల చేయకుండా ప్రజాపాలకుల ఇళ్లను ముట్టడిస్తామని అన్నారు. అనంతరం ఎండికి వినతి పత్రం ఇవ్వగా ఆయన సానుకూలత వ్యక్తం చేస్తూ నిజానికి మీకు బకాయిలు ఇవ్వాలని ఉన్న మాకు రావాల్సిన బకాయిలు రాకపోవడం వలన ఇబ్బంది అనిపిస్తుందని మీరు చేసే ఆందోళనలో న్యాయం ఉన్నదని అన్నారు. మంగళవారం జరిగే సమావేశంలో ఎనర్జీ సెక్రటరీ దృష్టికి తీసుకువెళ్తామని ప్రతినెల కొత్తిమీర చెల్లించుకుంటూ పోయేలా చూస్తామని మా వంతు ప్రయత్నం తప్పకుండా చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో యూనియన్ గౌరవాధ్యక్షులు భూపాల్, అధ్యక్షులు మంద నరసింహారావు, ప్రధాన కార్యదర్శి తుమ్మల రాజారెడ్డి, ఉప ప్రధాన కార్యదర్శి అల్లి.రాజేందర్, ప్రచార కార్యదర్శి మండే శ్రీనివాస్ అన్ని గనుల బ్రాంచ్ సెక్రటరీ అధ్యక్షులు పాల్గొన్నారు.

# జనగామ డివిజన్‌లో దొంగల అలజడి




- తాళాలు వేసిన ఇండ్లలో దొంగతనాలు..
- చోరికి గురి అవుతున్న ఇత్తడి సామానులు, గ్యాస్ సిలిండర్ లు..
- దొంగతనాలా నివారణ కు పోలీసు అధికారులు చర్యలు తీసుకోవాలి..
- డివిజన్ లో సిసి కెమెరాలు, పోలీసు పెట్రోలింగ్ ను నిరంతరం ఏర్పాటు చేయాలి..
- టూ టౌన్ పోలీస్ స్టేషన్ నుంచి వన్ టౌన్ లో కలపాలి..
- సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు తొడుపునూరి రమేష్ కుమార్..

**గోదావరిఖని, జనంసాక్షి :** రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఆరవ డివిజన్ జనగామ లో దొంగల సందడి మొదలైందని, దొంగ తనాల నివారణకు పోలీసు అధికారులు చర్యలు తీసుకోవాలని సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు తొడుపునూరి రమేష్ కుమార్ ఒక ప్రకటన లో పేర్కొన్నారు. జనగామ డివిజన్ లో గత కొద్ది రోజులుగా దొంగలు తాళాలు వేసిన ఇండ్ల లోని విలువైన సామాన్లు మాయం చేస్తున్నారని, ముఖ్యంగా ఇత్తడి సామానులు, గ్యాస్ సిలిండర్ లు చోరికి గురి అవుతున్నాయని ఆయన తెలిపారు. ఇప్పటికీ నాలుగు ఇండ్లలో చోరీలు జరిగాయని, బాధిత కుటుంబాలు దొంగ తనాల పై 8వ కాలనీ లోని టూ టౌన్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారని, దీని పై పోలీసులు కూడా డివిజన్ కు వచ్చి విచారణ జరిపారని, దొంగల ఆచూకీ లభించలేదని, ఐనా దొంగ తనాలు ఆగడం లేదని ఆయన అన్నారు. జనగామ డివిజన్ పోలీస్ స్టేషన్ కు చాలా దూరంగా ఉండటం తో బాధిత కుటుంబాలు ఎవరు ఫిర్యాదు చేయరనే ఆలోచన తో దొంగలు ఈ ప్రాంతాన్ని దొంగతనాలకు ఎంచుకున్నట్లు ఉందని ఆయన అనుమానం వ్యక్తం చేశారు. డివిజన్ లో సి సి కెమెరాలు ఉన్నా అవి పని చేస్తున్నాయో లేదో తెలియడం లేదని, అవి పని చేసే విధంగా లేని చోట సి.సి కెమెరాలు ఏర్పాటు చేసే విధంగా, దాంతో పాటు పోలీసు పెట్రోలింగ్ ను ఏర్పాటు చేసి డివిజన్ లో దొంగతనాల నివారణ కు చర్యలు తీసుకోవాలని ఆయన పోలీసు అధికారులను కోరారు. అదేవిధంగా ఆరవ డివిజన్ జనగామ ను టూ టౌన్ పోలీస్ స్టేషన్ నుంచి వన్ టౌన్ పోలీస్ స్టేషన్ కు మార్చాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని ఒక ప్రకటన లో కోరారు.

## ఎస్ ఆర్ ఆర్ కళాశాలలో డిజిటల్ టీచింగ్ టూల్స్‌పై కార్యశాల



**కరీంనగర్ టౌన్ ఏప్రిల్ 28 (జనంసాక్షి)** స్థానిక ఎస్ ఆర్ ఆర్ ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలోఐ క్యు ఎ సి ఎఖింఅ ఆధ్వర్యంలో తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా డిజిటల్ టీచింగ్ టూల్స్‌పై కార్యశాల నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ నితిన్ పాటక్ మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో ప్రతి అధ్యాపకుడు డిజిటల్ టీచింగ్ టూల్స్‌పై తప్పనిసరిగా అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఐ క్యు ఎ సి కోఆర్డినేటర్ హరిజ్యోతి కౌర్ మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ముఖ్య వక్త బి. నరేష్ అందుబాటులో ఉన్న వివిధ టీచింగ్ టూల్స్ గురించి సమగ్రంగా వివరించారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ టీ కరుణాకర్, స్టాఫ్ క్లబ్ సెక్రటరీ శ్రీనివాసరెడ్డి తదితర అధ్యాపకులు పాల్గొన్నారు.

# నేల ఆరోగ్యాన్ని కాపాడండి




**కథలాపూర్ ఏప్రిల్ 28(జనంసాక్షి)** కథలాపూర్ మండలంలోని భూషణరావుపేట రైతు వేదికలో మంగళవారం రోజు తెలంగాణ ప్రభుత్వం వ్యవసాయ శాఖ మరియు ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం వారి ఆధ్వర్యంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అన్నదాతల అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం పొలాస శాస్త్రవేత్త పి.సుజాత విత్తన విభాగ శాస్త్రం ప్రధాన శక్తిగా పాల్గొని రైతులకు అవగాహన కల్పించడం జరిగింది. సేంద్రియ ఎరువులను వాడి నేల ఆరోగ్యాన్ని కాపాడాలని రైతులకు సూచనలు ఇవ్వడం జరిగింది రైతులు ఆయిల్ ఫామ్ స నరకం వరి సాగు చేయాలని రైతులకు సూచనలు ఇవ్వడం జరిగింది. సేంద్రీయ వ్యవసాయం చేసి నేల ఆరోగ్యాన్ని ఆరోగ్యకరమైన ఆహారాన్ని అందించాలని సూచించారు ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కే. యోగిత మాట్లాడుతూ కొయ్యకురాలని కాల్చవద్దని భూమిలోనే కలియ దున్ని సేంద్రీయ ఎరువుగా మార్చి నెల ఆరోగ్యాన్ని కాపాడాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఉద్యోగ వాన శాఖ అధికారి అన్వేష్, ఏ ఈ ఓ.హరీష్, శేఖర్, సర్పంచి బద్దం మహేందర్ రెడ్డి, ఉప సర్పంచ్ గంగపోసయ్య ఏ ఎమ్ సి డైరెక్టర్ వాకిటి రాజారెడ్డి గద్దం చిన్నరెడ్డి పుంద్రా జనార్ధన్ మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

# నర్సింగ్ కళాశాలలో మహిళా భద్రతపై అవగాహన కార్యక్రమం




**బాన్సువాడ ఏప్రిల్ 28 (జనంసాక్షి)** బాన్సువాడ: మంగళవారం రోజున ఉదయం సుమారు 11 గంటల సమయంలో స్థానిక నర్సింగ్ కళాశాలలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మహిళా భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఉమెన్ సేఫ్టీ వింగ్ ఆదేశాల మేరకు షీ టీం కానిస్టేబుళ్లు ఎం. అనిల్ కుమార్, పార్వతి పాల్గొని విద్యార్థులు మరియు అధ్యాపకులకు పలు ముఖ్య అంశాలపై వివరించారు. ఈ సందర్భంగా లింగ వివక్షత, లింగ పక్షపాతం, స్త్రీ ద్వేషం, పితృస్వామ్యం, బాలలపై దుర్వినియోగం (చైల్డ్ అబ్యూస్), బాల్య వివాహాలు, సెక్స్ మరియు జెండర్ మధ్య తేడాలు, జెండర్ బయాస్ వంటి అంశాలపై అవగాహన కల్పించారు. సమాజంలో మహిళలు, బాలికలు ఎదుర్కొనే సమస్యలు మరియు వాటిని ఎదుర్కోవడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరంగా తెలియజేశారు. అలాగే మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించడం, ఈవ్ టీజింగ్ వంటి వేధింపులకు ఎవరైనా పాల్పడి నట్లయితే వెంటనే స్పందించి షీ టీం సహాయం పొందాలని సూచించారు. ఇందుకోసం టోల్ ఫ్రీ నంబర్ 8712686094 కు కాల్ చేయవచ్చని తెలిపారు. బాధితుల వివరాలు గోప్యంగా ఉంచబడతాయని, చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు చురుకుగా పాల్గొని సందేహాలు అడిగి నివృత్తి చేసుకున్నారు. మహిళా భద్రత కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను ప్రశంసిస్తూ, ఇలాంటి అవగాహన కార్యక్రమాలు సమాజంలో సానుకూల మార్పులకు దోహదపడతాయని అధ్యాపకులు అభిప్రాయపడ్డారు. కార్యక్రమం ముగింపులో మహిళల గౌరవం, భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని అధికారులు పిలుపునిచ్చారు.

# ట్రక్ షీట్, ఆన్ లైన్ విధానం, జిపిఎస్ పద్ధతిని తక్షణమే రద్దు చేయాలి



**చొప్పదండి, ఏప్రిల్ 29 (జనంసాక్షి) :** కాంగ్రెస్ ప్రభుత్వం జిపిఎస్ నూతన విధానాన్ని తీసుకువచ్చిందని, జిపిఎస్ ఆన్ లైన్ చేసుకుంటే ట్రక్ షీట్ లో ఉంటేనే వాహనం వస్తుందని, ట్రక్ షీట్ విధానం ద్వారా రైతులు నష్టపోతున్నారని, ప్రభుత్వం ట్రక్ షీట్, ఆన్ లైన్ విధానం, జిపిఎస్ పద్ధతిని తక్షణమే రద్దు చేయాలని మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ డిమాండ్ చేశారు. మంగళవారం చొప్పదండి పట్టణంలోని తెలంగాణ చౌరస్తా వద్ద బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు వెల్మ శ్రీనివాస్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు బత్తిని సంపత్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ఎలాంటి ఆంక్షలు లేకుం డా కొనుగోలు కేంద్రాలలో ధాన్యం కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ పాల్గొని మాట్లాడారు. ధాన్యం కొనుగోలులో రైతులకు నూతన విధానాన్ని తీసుకువచ్చి ధాన్యం కొనుగోళ్లు చేయకుండ రైతులను ఇబ్బందులు పెడుతున్న పీఎం మోడీ, సీఎం రేవంత్ రెడ్డిలు రైతు ద్రోహులుగా మిగిలిపోతారని పేర్కొన్నారు. రైతులు 25 రోజుల కింద పొలాలు కోసి కల్లాలలో పోసిన ధాన్యాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం కొనుగోలు చేయకుండా, కొన్నిచోట్ల ఎమ్మెల్యేలు తూతూ మంత్రంగా కొబ్బరికాయలు కొట్టి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించారని, కొబ్బరికాయలు కొట్టుడు కాదు కొనుగోలు చేయాలని హితవుపలికారు. ధాన్యం ఈసారి చాలా బాగా పండిందని రైస్ మిల్లులు అరకొరగా అలాట్మెంట్ చేసి పూర్తిస్థాయిలో రైస్ మిల్లులను అలాట్మెంట్ చేయకపోవడంతో రైతులు తీసుకువచ్చిన ధాన్యాన్ని ఎక్కడ పోయాలో తెలియని పరిస్థితి ఏర్పడిందని విమర్శించారు. ప్రభుత్వమే కొర్రీలు పెడితే రైతులు వడ్డీకి పావు షేర్ లెక్క బయట దళారులకు ధాన్యాన్ని అమ్ముకోవాలని ప్రభుత్వం కుట్ర చేస్తుందని మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వం ధాన్యాన్ని మేము తీసుకోమని అంటున్నారని సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావులు చెపుతూ ధాన్యాన్ని మేము కూడా కొనుగోలు చేయమని రేవంత్ రెడ్డి సర్కార్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. కెసిఆర్ ప్రభుత్వంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తడిసిన ధాన్యం, మొలకెత్తిన, రంగు మారిన ధాన్యమును చివరి గింజ వరకు కొనుగోలు చేశామని అన్నారు.

వారం రోజుల లోపు రైతుల అకౌంట్ లో డబ్బులు జమ చేశామనీ తెలిపారు. కెసిఆర్ ప్రభుత్వంలో రైతులకు ఎలాంటి కష్టాలు లేకుండా అన్ని సదుపాయాలు కల్పించి కేసీఆర్ రైతు బాంధవుడు అయ్యాడని కొనియాడారు. ధాన్యాన్ని రెండు రోజులలో పూర్తిస్థాయిలో పాత పద్ధతి లో కొనుగోలు చేయకపోతే చొప్పదండి నియోజకవర్గం లోని రైతులందరు పెద్ద ఎత్తున ధర్నాలు చేపట్టి కలెక్టరేట్ ను ముట్టడి చేస్తామని హెచ్చరించారు. అనంతరం ఇంచార్జ్ ఎస్సై వంశీకృష్ణ ధర్నా చేస్తున్న మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్, ఏనుగు రవీందర్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. కార్యక్రమం లో బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

# బాలల భద్రత డ్రగ్స్ రహిత తెలంగాణ వారోత్సవాలు

**ముస్తాబాద్ ఏప్రిల్ 28 (జనం సాక్షి)** ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా పిల్లల భద్రత ట్రక్స్ రైతు తెలంగాణ వారత్వంలో భాగంగా ముస్తాబాద్ మండలం పోతుగల్ గ్రామంలో సర్పంచ్ పెద్దిగారి యాదమ్మ శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. విస్తృత అవగాహన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సందర్భంగా శిశు సం శాఖ జిల్లా అధికారి లక్ష్యం రాజ్యం మాట్లాడుతూ దేశ అభివృద్ధిలో కీలకపాత్ర పోషించవలసిన నేటితరం యువతను మాదకద్రవ్యాల నుండి కాపాడు కాపాడుకోవడం సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యతని తెలిపారు. యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటూ బంగారు భవిష్యత్ కి బాటలు వేసుకోవాలన్ని, యువతి యువకులు తమ ఆలోచన విధానాన్ని క్రీడలు, చదువు ఇతర నిర్మ ణాత్మక కార్యక్రమాల వైపు మళ్ళించుకోవాలని పిలుపునిచ్చారు. డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణం కోసం తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఈగల్ టీం సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎక్కడైనా డ్రగ్స్ సరఫరా లేదా వినియోగం జరుగుతున్నట్లు ఉంటే వెంటనేసమాచారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో



పోతుగల్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ తలారి రాణి నర్సింలు, తాసిల్దార్ ఫారుక్, ఎంపీడీవో లచ్చులు, ఉప సర్పంచ్ కోల్ల కృష్ణ, అంగన్వాడి సూపర్వైజర్ అనూష, పంచాయతీ కార్యదర్శి, పంచాయతీ పాలకవర్గం సభ్యులు, వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు అంగన్వాడి టీచర్ ఆశా వర్కర్లు గ్రామ ప్రజలు పిల్లలు విద్యార్థులు, యువతి యువకులు అధిక సంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# స్వీయ జనగణన అవగాహన సదస్సులు



**మల్లాపూర్, ఏప్రిల్ 27(జనంసాక్షి)** మండలంలోని సాతారం, గుండంపల్లి గ్రామాల్లో స్వీయ జనగణన (రావశ్రీట జుఅబఎవతీష్టశీఅ) సూపర్వైజర్ బందరికంటి శ్రీనివాస్ ఆధ్వర్యంలో మంగళవారం జరిగింది. గ్రామాల్లోని యువతకు జనగణన ఇంటివద్ద నుంచే సులభంగా ప్రక్రియ పూర్తి చేసేలా వివరించారు. చివరగా 11 అంకెల రాజు ×ణ ప్రభుత్వ ఎన్యుమరేట్లర్లకు చూపిస్తే సరిపోతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చెక్కపల్లి కిషన్ గౌడ్, గుండంపల్లిగ్రామ సర్పంచ్ దప్పుల పద్మ నర్సయ్య , నరేష్, మల్లేష్, బాపురెడ్డి,ఉప సర్పంచ్ జగన్ రెడ్డి, శ్రీనివాస్ మండల స్టాటిస్టికల్ ఆఫీసర్ ,గ్రామ పంచాయతీ సెక్రెటరీ వినోద్ ,గంగాధర్, కుర్మా తిరుపతి,గుర్రపు నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## తబితా ఆశ్రమంలో 'చైల్డ్ సేఫ్టీ -- డ్రగ్స్‌కు నో చెప్పండి' అవగాహన



**అంతర్గాం, జనంసాక్షి :** ప్రజా పాలన--ప్రగతి ప్రణాళికలో భాగంగా రామగుండంలోని తబితా ఆశ్రమంలో "చైల్డ్ సేఫ్టీ -- డ్రగ్స్‌కు నో చెప్పండి" అనే అంశంపై రామగుండం సీఐ ప్రవీణ్ కుమార్, ఎస్.ఐ.సంధ్యరాణి ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా విద్యార్థులకు పిల్లల భద్రతకు సంబంధించిన ముఖ్యమైన అంశాలను వివరించారు.అలాగే మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే ఆరోగ్య సమస్యలు, మానసిక ప్రభావాలు, భవిష్యత్ జీవనశైలిపై వాటి దుష్ప్రభావాల గురించి అవగాహన కల్పించారు.యువత డ్రగ్స్ వంటి చెడు అలవాట్లకు దూరంగా ఉండి,క్రమశిక్షణతో శ్రద్ధగా చదువుకోవాలని, మంచి అలవాట్లు అలవరచుకుని ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని పాటించాలని సూచించారు.అదేవిధంగా విద్యార్థుల శారీరక,మానసిక అభివృద్ధిని ప్రోత్సహించే ఉద్దేశంతో ఆశ్రమంలోని పిల్లలకు క్రీడా సామగ్రి, స్టేషనరీ వస్తువులను పంపిణీ చేశారు. విద్యార్థులు విద్యతో పాటు క్రీడలలో కూడా రాణించి,మంచి భవిష్యత్తు కోసం కృషి చేయాలని ప్రోత్సహించారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డి,రామగుండం సీఐ శ్రీ ప్రవీణ్ కుమార్, రామగుండం ఎస్.ఐ. సంధ్య రాణి, ఎన్టీపీసీ ఎస్.ఐ. ఉదయ్ కిరణ్, పోలీస్ సిబ్బంది, ఆశ్రమం నిర్వాహకులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అర్హులైన జర్నలిస్టులకు
### అక్రిడేషన్ కార్డులు అందే విధంగా చూడాలి

గంభీరావుపేట ఏప్రిల్ 28 (జనం సాక్షి); గంభీరావుపేట మండలంలో పనిచేస్తున్న అర్హులైన,ప్రింట్మరియుఎలక్ట్రానిక్మీడియా పాత్రికేయులకు అందరికీ అక్రిడేషన్ కార్డు లు అందే విధంగా చూడాలని, గంభీరావుపేట ఉమ్మడి జర్నలిస్టుల ఫోరం అధ్యక్షులు"అరీగేరమేష్"ఆక్రేడిటిషన్కమిటీ సభ్యులనుకోరారు,ఈసందర్భంగాఆయన మాట్లాడుతూబి ఆక్రేడిటీషన్ కార్డుల కోసం పనిచేస్తున్న కమిటీలు దరఖాస్తులను క్షుణంగా పరిశీలించి ప్రభుత్వ నిబంధన ప్రకారం పారదర్శకంగా పంపిణీ చేయాలని, అర్హులైన ప్రతి జర్నలిస్టుకు అక్రిడేషన్ కార్డులు అందే విధంగా కృషి చేయాలని నిజమైన సమాచారాన్ని ప్రజలకు అందజేస్తున్న పాత్రికేయులకు, ప్రజాస్వామ్యంలో మీడియా కీలకపాత్ర పోషిస్తున్న ప్రింట్ , ఎలెక్ట్రానిక్, మీడియా మిత్రులకు అక్రిడేషన్ కార్డులు అందేలా చూడాలని సూచించారు.

## బహిరంగవేలం పాట

**గంభీరావుపేట ఏప్రిల్ 28 (జనం సాక్షి);** వివిధ కేసుల్లో పట్టుబడిన 11 వాహనాలను రేపు వేలంపాట నిర్వహిస్తామని ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ తెలిపారు, జిల్లా మధ్యపాన నిషేధం, ఆబ్కారి అధికారి సమక్షంలో బహిరంగ వేలం పాట వేస్తామని, అందులో భాగంగా ఒక ఆటో, రెండు టాక్సీలు, ఎలక్ట్రానిక్ స్కూటీ, 7 టూవీలర్లు బహిరంగ వేలంపాట నిర్వహిస్తామని స్థానిక ఎక్సైజ్ డిపార్ట్మెంట్ ఎల్లారెడ్డిపేట ఉదయం 9 గంటల 30 నిమిషాలకు నిర్వహిస్తామని తెలిపారు ఆసక్తి ఉన్నవారు వేలంపాటలు పాల్గొనాలని తెలిపారు

## తాసిల్దార్ రామ్ చందర్‌కు సన్మానం



**మల్లాపూర్,ఏప్రిల్28(జనంసాక్షి)**మల్లాపూర్ కు నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎమ్మార్వో రామ్ చందర్ ను మర్యాదపూర్వకంగా కలిసి శాల్వలతో సన్మానించారు. ఈ సందర్భంగా రాఘవపేట గ్రామ అభివృద్ధి విషయాలు మరియు మల్లాపూర్ మండలానికి సంబంధించిన పలు అంశాలపై చర్చించారు . అలాగే గ్రామానికి విచ్చేసి ప్రజల సమస్యలు తెలుసుకొని అభివృద్ధికి సహకరించాలని వినతి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎలాల జలపతి రెడ్డి జిల్లా కిసాన్ జిల్లా అధ్యక్షులు, సోమ రెడ్డి మల్లాపూర్ మండలం ఉప సర్పంచ్,నత్తి రాము వార్డ్ మెంబర్, బండారి రమేష్ నాయకులు పాల్గొన్నారు.

## కెసిఆర్ కప్ క్రికెట్ టోపీ
### పంపిణీ చేసిన బిఆర్ఎస్ నాయకులు



**ముస్తాబాద్ ఏప్రిల్ 28 (జనం సాక్షి)** ముస్తాబాద్ మండల కేంద్రంలోని 13 ఎంపీటీసీ గ్రామాలకు కెసిఆర్ క్రికెట్ కిట్లను పంపిణీ చేసిన బిఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బొంపల్లి సురేందర్ రావు వివిధ గ్రామాల యువకులకు అందించారు. యువకులు పక్కదారి పోకుండా ఆటల వల్ల ఆరోగ్యంగా దృఢంగా ఉండాలని ఒక సంకల్పంతో కేసిఆర్ క్రికెట్ కిట్లను అన్ని గ్రామాలకు అందించడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఫోరం అధ్యక్షులు చిగురు నరేష్, పట్టణ అధ్యక్షులు ఎద్దండి నరసింహారెడ్డి, వీర గ్రామాల బిఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# దారి మైసమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజాసేవకు మరింత అంకితం

## రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్

**అంతర్గాం, జనంసాక్షి :** రామగుండం నియోజకవర్గంలో నూతనంగా నిర్మాణం జరుగుతున్న దారి మైసమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు రామగుండం శాసనసభ్యులు ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ దంపతులు భక్తి శ్రద్ధలతో అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ నిర్మాణ పనులు సాఫీగా పూర్తై, ప్రజలకు ఆధ్యాత్మిక క్షేమం కలగాలని కోరుతూ మైసమ్మ తల్లికి ప్రత్యేక అభిషేకాలు, పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ గారు మాట్లాడుతూ, దేవాలయాలు మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకలని, ప్రజల్లో ఐక్యత, భక్తి భావాలను పెంపొందించే కేంద్రాలుగా నిలుస్తాయని పేర్కొన్నారు. దారి మైసమ్మ తల్లి కరుణతో రామగుండం ప్రాంతం సుఖశాంతులతో, అభివృద్ధితో ముందుకు సాగాలని ప్రార్థించినట్లు తెలిపారు. ఆలయ అభివృద్ధి, ఆధ్యాత్మిక వాతావరణం పెంపొందించేందుకు ప్రభుత్వం, ప్రజాప్రతినిధులుగా తాము



ఎల్లప్పుడూ సహకరిస్తామని ఆయన స్పష్టం చేశారు. స్థానిక ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని పూజా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు.దారి మైసమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలకు మరింత సేవ చేయాలనే సంకల్పంతో ముందుకు సాగుతున్నామని ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ దంపతులు తెలిపారు.

## "జనం సాక్షి" వార్తకు విశేష స్పందన



**గంభీరావుపేట ఏప్రిల్ 28 (జనం సాక్షి):** టు బోర్ గా,, బీర్ సీసా పై" కింగ్ ఫిషర్,, స్టిక్కర్, అతికించిన వైన్ షాప్ పై చర్యలు చేపట్టాలన్న " జనం సాక్షి "వార్తకు విశేష స్పందన లభించింది, ఈ వార్తకు సంబంధించి జిల్లా కలెక్టర్కు ప్రజావాణిలో గంభీరావుపేట సంబంధించిన జిల్లా కాంగ్రెస్ ఎగ్జిక్యూటివ్ నెంబర్ మల్యాల రాజ్వీర్, దీనిపై చర్యలు చేపట్టాలని ఫిర్యాదు చేయగా మంగళవారం రోజు మండల కేంద్రంలోని వైన్ షాప్ లో ఎక్సైజ్ అధికారులు తనిఖీ చేపట్టారు.


టుబోర్గ్ బీర్ సీసాపై కింగ్ ఫిషర్ స్టిక్కర్
ఆగ్రహం వ్యక్తం చేస్తున్న మద్యం ప్రియులు

## జనగణనపై అవగాహన సదస్సు

**ముస్తాబాద్ ఏప్రిల్ 28 (జనం సాక్షి)** జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో మండల తహశీల్దార్ ఫారూఖ్ ఆధ్వర్యములో 2027జనగణన పై సోమవారం అధికారులకు అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమములో ట్రైనింగ్ ఆఫీసర్ భాస్కర్,ఎంపిడిఓ లాచాలు, జీపీఓలు,కార్యదర్శులు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ రఘు, తదితరులు పాల్గొన్నారు.

# జన గణన ఎన్యూమరేటర్లు సూపర్వైజర్లకు శిక్షణ కార్యక్రమం



**కథలాపూర్ ఏప్రిల్ 28( జనం సాక్షి)** కథలాపూర్ మండలంలో జనగణన 2027 -- దశ × (హౌస్ లిస్టింగ్ ఆపరేషన్స్) కార్యక్రమం అమలులో భాగంగా, ఎన్యూమరేటర్లు మరియు సూపర్వైజర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించబడుతోంది. ఈ శిక్షణ కార్యక్రమం రెండు విడతలుగా జరుగుతుంది. మొదటి విడత ఏప్రిల్ 27 నుండి 29 వరకు నిర్వహించబడగా, రెండవ విడత మే 2 మరియు మే 4 నుండి 5 వరకు నిర్వహించబడుతుంది.ఈ కార్యక్రమంలో మొత్తం 76 మంది ఎన్యూమరేటర్లు మరియు 13 మంది సూపర్వైజర్లు పాల్గొంటున్నారు. జనగణన ప్రక్రియలో భాగంగా, సెల్ఫ్ ఎన్యూమరేషన్ కార్యక్రమం ఏప్రిల్ 26 నుండి మే 10 వరకు కొనసాగుతుంది. అనంతరం, హౌస్ లిస్టింగ్ ఆపరేషన్స్ మే 11 నుండి ప్రారంభమవుతాయి. అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి, జనగణన కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించేందుకు మండల యంత్రాంగం చర్యలు చేపట్టింది.

# దేశంలో ఉన్న మోడీ ప్రభుత్వం కార్మిక చట్టాలను మార్చడం మానుకోవాలి

**○ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు యూసఫ్, వాసిరెడ్డి సీతారామయ్య**

**○ఆర్జీ-2 ఏరియాలో ఏఐటీయూసీ జనరల్ బాడీ సమావేశం**

**యైటింక్లయిన్ కాలని ఏప్రిల్ 28 (జనంసాక్షి) :** దేశంలో ఉన్న మోడీ ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను 4 కోడ్‌లుగా మార్చి కార్మికులను కార్పొరేట్ కంపెనీలకు కట్టు బానిసలాగా మార్చాలని చూస్తోందని దానిని వెంటనే మానుకోవాలని ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు యూసఫ్, వాసిరెడ్డి సీతా రామయ్యలు కోరారు. సోమవారం రాత్రి కమ్యూనిటీ హాల్ జరిగిన ఆర్జీ-2, 3 ఎఎల్‌పీ ఏఐటీయూసీ, జనరల్ బాడీ సమావేశానికి వారు హాజరై మాట్లాడారు. దేశంలో ఉన్న మోడీ ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను 4 కోడ్‌లుగా మార్చి కార్మికులను కార్పొరేట్ కంపెనీలకు కట్టు బానిసలాగా మార్చాలని చూస్తోందని దీని వల్ల కార్మికులకు అనేక నష్టాలు జరిగే అవకాశముందన్నారు. కార్మిక వర్గం సంఘటితంగా పోరాటం చేస్తే ఈ లేబర్ కోడ్లు రద్దవుతాయని తెలిపారు. సింగరేణిలో మెడికల్ బోర్డు పెట్టించడంలో గుర్తింపు సంఘం ఫలమైందని ఐఎన్‌టీయూసీ నాయకులు రాష్ట్ర ప్రభుత్వానికి చెప్పగా రాష్ట్ర ఉపముఃఖ్య మంత్రి మెడికల్ బోర్డులో అవకతవకలు జరిగిన దానిపై సిబిఐ ఎంక్వయిరీ చేపిస్తామని చెప్పుతే ఐఎన్‌టీయూసీ నాయకులు మాట్లాడకుండా మౌనం వహిస్తున్నారని అన్నారు. కొత్తగూడెం కార్పోరేట్, జీఎం కార్యాలయాల్లో జరిగే క ట్రక్చర్ సమావేశాలో ఒప్పుకున్న సమస్యలు పరిష్కరించాలని లేనిచో సింగరేణిలోని అన్ని సంఘాలను కలుపుకొని సమ్మె చేయడానికి కార్మికులు సిద్ధంగా ఉండాలని కోరారు, ఈ కార్యక్రమంలో డిప్యూటీ ప్రధాన కార్యదర్శిలు మడ్డి ఎల్లయ్య, వైవీ రావు, సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ ప్రకాష్, సెంట్రల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కందుకూరి రాజారత్నం, కాంట్రాక్టు కార్మికుల రాష్ట్ర అధ్యక్షులు బుర్ర తిరుపతి, ఆర్జీ-2 బ్రాంచ్ కార్యదర్శి జిగురు రవీందర్, ఆర్జీ-2 బ్రాంచ్ కార్యదర్శి ఎమ్ఆర్‌సీ రెడ్డి, ఆర్జీ-1బ్రాంచ్ కార్యదర్శి రంగు శ్రీనివాస్, బ్రాంచ్ నాయకులు, పిట్ నాయకులు శ్యాంసన్, డీటీ రావు, గంధం సాంబశివరావు, కొండ్ర సత్యనారాయణ, ఎజ్జ రాజయ్య, సెగ్గం శంకర్, తాళ్ళపల్లి నారాయణ, కుమార స్వామి, బొంత రాజు,లచ్చన్న, అల్లి రమేష్, వెంకట్, రాకేష్, గంగాధర్, సురేష్ గౌడ్, మల్లేష్, సంతోష్, కిరణ్ కుమార్, రంజిత్, ఏఐటీయూసీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## చిన్నారులు వేసవి క్రీడా శిక్షణ శిబిరాన్ని

# సద్వినియోగం చేసుకోవాలి

**ఆర్జీ-2 ఏరియా ఎస్ఓటుజీఎం మాలోత్ రాముడు**




**యైటింక్లయిన్ కాలనీ ఏఫ్రిల్ 28 (జనంసాక్షి) :** చిన్నారులు వేసవి క్రీడా శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఏరియా ఎస్ఓటుజీఎం మాలోత్ రాముడు అన్నారు. సోమవారం రాత్రి కాలనీలోని డా..ఎపిజే అబ్దుల్ కలాం స్టేడియం నందు వర్క్ పీపుల్స్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించే వేసవి ఉచిత క్రీడా శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఏపీజే అబ్దుల్ కలాం క్రీడా ప్రాంగణంలో వేసవి ఉచిత క్రీడా శిక్షణ శిబిరానికి ముఖ్య అతిధిగా హాజరై ప్రారంభించి మాట్లాడారు. ఆటల వల్ల మానసికోల్లసం పెంపొందుతుందన్నారు. ఫుట్‌బాల్, వాలీ బాల్ బాస్కెట్ బాల్ క్రీడలలో 25 రోజులపాటు ఈ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. సింగరేణి ఉద్యోగుల పిల్లలు పరిసర ప్రభావిత గ్రామాల పిల్లలు ఈ వేసవి శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి బ్రాంచ్ సెక్రెటరీ జిగురు రవీందర్, ఎస్ఓటుజిఎం మాలోత్ రాముడు డిజిఎం (పర్సనల్) ఎస్. అనిల్ కుమార్, ఏరియా సెక్యూరిటీ అధికారి షరీఫ్ మహమ్మద్, క్రీడల సెక్రటరీ, డివైపిఎం నలివెల్లి వేణుగోపాల్, క్రీడల సూపర్‌వైజర్ నరేందర్ రెడ్డి, క్రీడాకారులు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి శ్రీధర్ బాబును మర్యాదపూర్వకంగా కలిసిన ఆరవ వార్డు కౌన్సిలర్ భాకం సాయికిరణ్



**సుల్తానాబాద్,ఏప్రిల్ 28(జనంసాక్షి) :** మున్సిపల్ అభివృద్ధి పనుల విషయమై రాష్ట్ర ఐటీ శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబును తన,ఛాంబర్ లో మున్సిపల్ చైర్పర్సన్ రాధాకృష్ణ ఆధ్వర్యంలో తరలివెళ్లి న వారిలో ఆరో వార్డు కౌన్సిలర్ బాకం సాయికిరణ్ దుద్దిళ్ళ శ్రీధర్ బాబును కలిసి శాలువాతో ఘనంగా సత్కరించారు. మున్సిపల్ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని కోరారు. ప్రభుత్వ విప్ పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ఆధ్వర్యంలో సుల్తానాబాద్ మున్సిపల్ కోట్లాది రూపాలతో అభివృద్ధి చెందుతుందని తెలిపారు.

## మే 3న ఖని సింగరేణి ఆసుపత్రిలో

# సూపర్ స్పెషాలిటీ మెడికల్ క్యాంప్

**యైటింక్లయిన్ కాలనీ ఏఫ్రిల్ 28 (జనంసాక్షి) :** రామగుండం ఏరియా సింగరేణి ఆసుపత్రిలో మే 3న ఉదయం 10గంటల నుండి సాయంత్రం 4గంటల వరకు సూపర్ స్పెషాలిటీ మెడికల్ క్యాంప్ నిర్వహించబడుతుందని అధికార ప్రతినిధి పుప్పాల అరవిందర్‌రావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నిఖిల్ అండ్ డెక్కన్ హాస్పిటల్‌కు చెందిన కార్డియాలజీ, న్యూరాలజీ, యూరాలజీ, నెఫ్రాలజీ, గ్యాస్ట్రోఎంటరాలజీ నిపుణులు పాల్గొంటారని తెలిపారు. సింగరేణి ఉద్యోగులు, అధికారులు, వారి కుటుంబ సభ్యులు, అలాగే సీపీఆర్ఎంఎస్ కార్డు కలిగిన వారు మరియు వారి జీవిత భాగస్వాములు ఈ సేవలను పొందవచ్చునని తెలిపారు.. ఈ నెల 29న నుండి పేర్లు నమోదు ప్రారంభమవుతుందని తెలిపారు. నమోదు చేసుకున్న వారికే వైద్య సంప్రదింపులు అందించబడతాయన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# రైతులు ప్రభుత్వకొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

**○ గింజ కటింగ్ లేకుండా కొనుగోలు ○ మార్కెట్ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు**

**సుల్తానాబాద్,ఏప్రిల్ 28(జనంసాక్షి):** రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాశరావు సూచించారు. మంగళవారం మండలంలోని పలు గ్రామాల్లో ప్రాథమిక సహకార సంఘం చిన్న కలువల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను, ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాలను వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మినపల ప్రకాష్ రావు హాజరై ప్రారంభించారు. నారాయణపూర్, కొదురు పాక, దేవునిపల్లి, చిన్నకల్వల, చిన్నబొం కూర్, మియాపూర్, పెర్కపల్లి, రెబల్ దేవ్‌పల్లి, కందునూరు పల్లి, గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా మార్కెట్ చైర్మన్ ప్రకాష్ రావు, మాట్లాడుతూ, రైతులు మధ్యవర్తులను ఆశ్రయించకుండా నేరుగా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తీసుకు వచ్చి మద్దతు ధర పొందాలన్నారు. కనీస మద్దతు ధర ప్రకారం పారదర్శకంగా కొనుగోళ్లు నిర్వహిస్తామని తెలిపారు. తూకం, తేమ కొలతలను కచ్చితంగా పరిశీలించి, వెంటనే రశీదులు అందజేస్తామని చెప్పారు. రైతుల పంటను గింజ కటింగ్ లేకుండా, చివరి గింజ వరకు కొనుగోలు చేయడం ప్రభుత్వ ముఖ్య లక్ష్యమని స్పష్టం చేశారు. ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణారావు ఆధ్వర్యంలో గింజ కటింగ్ లేకుండా కొనుగోలు జరుపుతున్నారన్నారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ రిజిస్ట్రార్ సంఘ ప్రత్యేక అధికారి, వి. వెంకటేశ్వర్లు,సంఘ అధికార ప్రతినిధి ఎండి ముఫాసిరుద్దీన్, సీఈఓ వల్ల కొండరమేష్, బూర్గు సంతోష్, మాజీ సింగిల్ విండో చైర్మన్లు శ్రీగిరి శ్రీనివాస్, దేవరనేని మోహన్ రావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు,దన్నా యక్ దామోదర్ రావు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు చిలక సతీష్, రైతు సెల్ మండల అధ్యక్షులు పన్నాల రామున్న, మండలంలోని సర్పంచులు, గుడుగుల సతీష్, ఏరుకొండ స్రవంతిరమేష్, ఉత్తమ కుమారి, చొప్పరి శైలజ అంజయ్య, అట్ల కుమార్, మేకల పోశం, అబ్బోజు కవితచారి, ఉప సర్పంచ్ రామా రావు, తదితరులు హాజరయ్యారు. ఉపసర్పంచులు,వార్డు సభ్యులు,పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.



## మంత్రి శ్రీధర్ బాబును మర్యాద దపూర్వకంగా కలిసిన మున్సిపల్ చైర్పర్సన్ కౌన్సిలర్లు

**సుల్తానాబాద్,ఏప్రిల్ 28(జనంసాక్షి) :** రాష్ట్ర ఐటీ శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబును మున్సిపల్ చైర్మన్ రాధాకృష్ణ ఆధ్వర్యంలోని కౌన్సిలర్లు మంత్రి ఛాంబర్ లో కలిసి శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా పలు అభివృద్ధి పనులపై చర్చించి, సుల్తానాబాద్ మున్సిపల్ను సందర్శించాలని మంత్రి శ్రీధర్ బాబును కోరారు.మంత్రి శ్రీధర్ బాబు అనుకూలంగా స్పందించారని తెలిపారు.ఈ కార్యక్రమంలో టిపిసిసి అబ్జర్వర్,ఉట్ల వరప్రసాద్, కౌన్సిలర్లు గాజుల రాజమల్లు, ఉట్ల వర ప్రదీప్, భాకం సాయికిరణ్, సి ద్ద తిరుపతి, తొ ర్రి కొండ ప్రభాకర్, వేగోళం అబ్బయ్య గౌడ్,ఆమిరిశెట్టి రాకేష్,కందునూరి కుమార్,గాదాసు రవీందర్,ఈర్ల శేఖర్, కల్వల ఓదెలు,తదితరులు పాల్గొన్నారు.అనంతరం లెజిస్లేటివ్ కౌన్సిల్ సెక్రటరీ రేండ్ల తిరుపతిని మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు.





## 30న పౌర హక్కుల దినోత్సవం



**శంకరపట్నం ఏప్రిల్ 28 జనంసాక్షి** శంకరపట్నం మండలంలోని కన్నపూర్ లో ఈ నెల 30న పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించ నున్నట్లు ఎమ్మార్వో కే.సురేఖ తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు, కుల సంఘాల ప్రతినిధులు, దళిత నాయకులు, అంబేద్కర్ వారసులు పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు. సమాజంలో సమాన హక్కులు, సామాజిక న్యాయం, కుల నిర్మూలన అంటరానితనం, అస్పృశ్యత, వంటి అంశాలపై అవగాహన చేపట్టనున్నట్లు పేర్కొన్నారు.

## సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం..

### వ్యక్తిగత సమాచారం తెలుపవద్దు: ఎస్సై



**పెద్ద కొడప్గల్ ఏప్రిల్ 28 (జనంసాక్షి):** పెద్ద కొడప్గల్ మండల కేంద్రంలో మంగళవారం ఎస్సై అరుణ్ కుమార్ ప్రజలకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. అపరిచిత వ్యక్తులకు వ్యక్తిగత సమాచారం తెలుపవద్దని, సెల్ ఫోన్ కు వచ్చే మోసపూరితపు లింకులను ఓపెన్ చేయవద్దని తెలిపారు. గ్రామంలో ఎవరైనా అనుమానాస్పదంగా కనిపించిన, ఇంటికి తాళం వేసి ఊరికి వెళ్లే వాళ్ళు పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది, మండల ప్రజలు పాల్గొన్నారు.

## సూపర్వైజర్లకు, ఎన్యుమరేటర్లకు శిక్షణ



**హుజురాబాద్ ఏప్రిల్ 28 (జనంసాక్షి) :** హుజురాబాద్ పట్టణంలోని ఎంపీడీవో ఆఫీసు నందు సెన్సెస్ చార్జ్ ఆఫీసర్ నరేందర్ ఆధ్వర్యంలో జన గణనశిక్షణ సూపర్వైజర్లకు ఎనమరేటర్లకు ఈరోజు నుండి మూడు రోజులపాటు నిర్వహించడం జరుగుతుందని తెలియజేసినారు. ఈ శిక్షణను సందర్శించడానికి వచ్చిన ఆర్డీవో రమేష్ బాబు మాట్లాడుతూ శిక్షణలో నేర్చుకున్న ప్రతి అంశం పట్ల అవగాహన పెంపొందించుకొని మే 11 నుండి ప్రారంభమయ్యే సైన్సెస్ ను విజయవంతం చేయాలని కోరారు. ఈ శిక్షణా కార్యక్రమంలో అడిషనల్ చార్జి ఆఫీసర్ తూర్పాటి సునీత, ఎంపీఎస్ఒ జ్యోతి,మాస్టర్ ట్రైనర్లు తాళ్ల తిరుపతి కంకణాల భాస్కర్ రెడ్డి, శిక్షణార్థులు పాల్గొన్నారు.




## నిరుపేద యువతి వివాహాలకు ఏగోలపు సదయ్య గౌడ్ అండ

### చీరతోపాటు బియ్యం అందజేత

**సుల్తానాబాద్,ఏప్రిల్ 28(జనంసాక్షి) :** మున్సిపల్ పరిధిలోని ఆరవ వార్డు లో గల ఎస్సీ నిరుపేద యువతుల వివాహాలకు ఏ గోలపు కుమార్ గౌడ్ చారిటబుల్ ట్రస్టు వ్యవస్థాపక అధ్యక్షులు సదయ్య గౌడ్ అండగా నిలిచారు.చీర బియ్యం వితరణ చేశారు. ఈ సందర్భంగా ఏ గోలపు హృదయపూర్వక మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నిరుపేదలు మా యొక్క ట్రస్టు సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో న్యాతరి ప్రభాకర్, న్యాతరి శ్రీనివాస్, రాజ్ కుమార్ తో పాటు పలువురు పాల్గొన్నారు.



## రైతు ముంగిట్లోకి శాస్త్రవేత్తలు

**శంకరపట్నం ఏప్రిల్ 28 (జనంసాక్షి):** తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన "99 రోజుల కార్యాచరణ ప్రణాళిక"లో భాగంగా ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో "రైతు ముంగిట్లోకి శాస్త్రవేత్తలు" కార్యక్రమం శంకరపట్నం మండలం మొలంగూరు గ్రామంలో నిర్వహించారు. రాష్ట్రవ్యాప్తంగా ఏప్రిల్ 27 నుంచి మే 23 వరకు 1600 గ్రామాల్లో ఈ కార్యక్రమం జరుగుతుండగా కరీంనగర్ జిల్లాలో 64 గ్రామాల్లో నిర్వహిస్తున్నారు.ఈ సందర్భంగా శాస్త్రవేత్తలు మాట్లాడుతూ రైతులు శాస్త్రీయ పద్ధతులు, సేంద్రియ సాగు పాటిస్తూ నాణ్యమైన విత్తనాలను వినియోగించాలని సూచించారు. అధిక దిగుబడుల కోసం విశ్వవిద్యాలయం సిఫారసు చేసిన వరి రకాలనే సాగు చేయాలని తెలిపారు. భూసార పరీక్షలు చేయించుకోవడం, ఎరువుల వినియోగాన్ని తగ్గించడం ద్వారా లాభాలు పెరుగుతాయని వివరించారు. రైతుల సందేహాలకు సమాధానాలు ఇస్తూ అవగాహన కల్పించారు. ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమం రైతులకు ఎంతో ఉపయోగకరమని అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల కళాశాల శాస్త్రవేత్తలు డా.తిరుపతి, డా.రాణి, మండల వ్యవసాయ అధికారి వెంకటేష్, ఉద్యావన అధికారిణి రవళి, వ్యవసాయ విస్తరణ అధికారి కీర్తన, మొలంగూర్ సర్పంచ్ రాజు, ఉప సర్పంచ్ సుభాష్ రెడ్డి, ఇతర గ్రామ రైతులు పాల్గొన్నారు.

## తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యునిగా ఎన్నికైన చెల్పూరి రాము




**జమ్మికుంట, ఏప్రిల్ 27 (జనం సాక్షి):** తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర మూడవ మహాసభలు ఈనెల 23 నుండి 25 వరకు కొత్తగూడెంలో జరిగాయి.ఈ మహాసభల్లో రాబోయే మూడు సంవత్సరాలకు నూతన రాష్ట్ర కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ రాష్ట్ర కమిటీలో సభ్యునిగా రైతాంగ సమస్యలపై నిరంతరం పోరాటాలు చేస్తూ రైతుల పక్షాన పోరాడినటువంటి జమ్మికుంట మండలం అంకుషాపూర్ గ్రామానికి చెందిన చెల్పూరి రామును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా రాము మాట్లాడుతూ రాష్ట్రంలో రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని రాబోయే రోజుల్లో రైతాంగ సమస్యలపై నిరంతర కార్యక్రమాలు, పోరాటాలు చేస్తూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని నాపై నమ్మకంతో నా ఎన్నికకు సహకరించిన తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు పోతినేని సుదర్శన్, తీగల సాగర్,జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వర్ణ వెంకటరెడ్డి, మిల్కూరి వాసుదేవ రెడ్డిలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు.రాబోయే రోజుల్లో యువ రైతు నాయకుడిగా రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యల పై నిరంతరం అధ్యయనం చేసి పరిష్కార దిశగా ఆందోళనలు, పోరాటాలు చేస్తానని ఆయన తెలిపారు.

## వికలాంగులకు స్కూటీల పంపిణీ

**శంకరపట్నం ఏప్రిల్ 28 జనంసాక్షి** శంకరపట్నం మండలానికి చెందిన ఇద్దరు వికలాంగులకు మానకొండూర్ ఎమ్మెల్యే డా.కవ్వంపల్లి సత్యనారాయణ మూడు చక్రాల స్కూటీలను పంపిణీ చేశారు. మంగళవారం ఎల్ఎండీ కాలనీలోని ప్రజాభవన్లో తాడికల్ గ్రామానికి చెందిన వెంగల రాజయ్య, లింగాపూర్ గ్రామానికి చెందిన రమేశ్ లకు ఈ స్కూటీలను ఆయన అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ సభ్యుడు బత్తిని శ్రీనివాస్, శంకరపట్నం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గోపగోని బసవయ్య, కాంగ్రెస్ నాయకులు నారాయణరెడ్డి, ఊకంటి మధుకర్, కాల్వ పద్మ, జనగామ రాజయ్య, నర్సిరెడ్డి, రమణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.





## మౌనిక కుటుంబానికి అండగా నిలిచిన హెల్పింగ్ హాండ్స్

**మంథని, ( జనంసాక్షి ) :** పెద్దపల్లి జిల్లా కమాన్‌పూర్ మండల కేంద్రంలోని హనుమాన్‌నగర్‌కు చెందిన జంగపల్లి లక్ష్మి?ఆశాలు చిన్న కుమార్తె జంగపల్లి మౌనిక (18) హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సోమవారం మృతిచెందడం స్థానికంగా విషాదాన్ని నెలకొల్పింది. యువతీ అకాల మరణం గ్రామ ప్రజలను తీవ్రంగా కలిచివేసింది. ఈ నేపథ్యంలో బాధిత కుటుంబాన్ని ఆదుకునేందుకు హెల్పింగ్ హాండ్స్ సంస్థ ముందుకు వచ్చి మానవతా సేవను చాటింది. సంస్థ అధ్యక్షుడు నారగోని సతీష్ నేతృత్వంలో సభ్యులు రూ.1,01,100 ఆర్థిక సహాయాన్ని సేకరించి, మాజీ ఎంపీపీ మల్యాల రాంచంద్రం గౌడ్, సర్పంచ్ రంగు సత్యనారాయణ గౌడ్, కమాన్‌పూర్ ఎస్ఐ కొట్టే ప్రసాద్ సమక్షంలో కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా మౌనిక కుటుంబానికి సహాయం చేసిన హెల్పింగ్ హాండ్స్ సభ్యులకు అధ్యక్షులు నారగోని సతీష్ గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్యాల విజయ్ గౌడ్, మహమ్మద్ జావీద్, దయ్యాల రాజు, గరిగంటి విష్ణు, నల్లవెల్లి ఈశ్వర్, సయ్యద్ నజీబ్, జంగపెల్లి సది, అజయ్, అనిల్,యశ్వంత్, రాకేష్, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలి

### తహసిల్దార్ మారుతీ రెడ్డి



**గంభీరావుపేట ఏప్రిల్ 28 (జనంసాక్షి):** కొనుగోలు కేంద్రాలలో రైతులకు వేసవి దృశ్య ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని సీసీలకు మరియు సెంటర్ ఇన్చార్జ్ లను తాసిల్దార్ మారుతి రెడ్డి ఆదేశించారు. మంగళవారం గంభీరావుపేట మండల కేంద్రంతోపాటు మండలంలోని సముద్ర లింగాపూర్, కొత్తపల్లి లింగన్నపేట గ్రామాలలోని కొనుగోలు కేంద్రాలను సందర్శించి ఐకెపి మరియు పిఎస్సి సెంటర్లను సందర్శించి పలు సూచనలు చేశారు. వేసవి దృశ్య రైతులకు కేంద్రాలలో నీటి సౌకర్యం గన్ని బ్యాగులు తదితర సౌకర్యాలు కల్పించాలని సీసీలకు మరియు సెంటర్ ఇన్చార్జి లకు సూచించారు.కొనుగోలు కేంద్రాలలోని రికార్డులను పరిశీలించి తగు జాగ్రత్తలు సూచించారు అనంతరం రైస్మిల్లను తనిఖీ చేసి రైతుల నుండి వస్తున్న ధాన్యాన్ని వెంట వెంటనే అన్లోడ్ చేయించాలని రైతులకు ఎలాంటి ఇబ్బంది జరగకుండా చూసుకోవాల్సిన బాధ్యత మీదేనని రైస్ మిల్లర్లకు సూచించారు. తాసిల్దార్ వెంట ఆర్ ఐ ప్రశాంత్ ఆయా గ్రామాల జి. పి. ఓ. వారు తదితరులు ఉన్నారు.

## బోధన్ ఎమ్మెల్యే, ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డిని కలసిన అల్లె లావణ్య



**బోధన్, ఏప్రిల్ 28 (జనంసాక్షి) :** ప్రభుత్వ ముఖ్య సలహాదారు, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి నివాసంలో మంగళవారం అల్లె లావణ్య రమేష్ లు మర్యాద పూర్వకంగా కలిశారు. నిజామాబాద్ తెలంగాణ యూనివర్సిటీ ఎగ్జిక్యూటివ్ బాడీ మెంబర్ గా అల్లే లావణ్య(ఎల్ ఎల్ బి)ను నియమించినందుకు ప్రభుత్వ ముఖ్య సలహాదారు, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి వారి ఆశీర్వాదం తీసుకన్నారు. అల్లె లావణ్య ఎల్.ఎల్.బి ఇండస్ట్రీ, వ్యవసాయం, ట్రేడ్, ఎడ్యుకేషన్, సోషల్ వర్క్ వంటి రంగాలను ప్రతినిధ్యం వహించే ప్రముఖ వ్యక్తులుగా నియమించబడిన విషయం తెలిసిందే.